హ్యాట్రిక్ విజయం

- చేవెళ్లలో ఎగిరిన గులాబీ జెండా
- మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించిన కాలె యాదయ్య
- కాంగ్రెస్ అభ్యర్థి భీంభరత్‌పై గెలుపు

ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య(ఫైల్)

షాబాద్, డిసెంబర్ 4: అసెంబ్లీ ఎన్నికల్లో చేవెళ్ల గడ్డపై గులాబీ జెండా ఎగిరింది. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య హ్యాట్రిక్ సాధించారు. ఈ నెల 3వ తేదీన రాజేంద్రనగర్ డివిజన్‌లోని హిమాయత్‌సాగర్ లాడ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఎన్నికల్లో మొత్తం 12 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు 76,218 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పామెన భీంభరత్‌కు 75,950 ఓట్లు, బీజేపీ అభ్యర్థి కె.ఎస్ రత్నంకు 38,455 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ మొదటి స్థానంలో ఉండి విజయం సాధించగా, రెండో స్థానంలో కాంగ్రెస్, మూడో స్థానంలో బీజేపీ నిలిచింది. కాంగ్రెస్ అభ్యర్థిపై 268 ఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య విజయం సాధించారు. నోటాకు 1424 ఓట్లు వచ్చాయి. గతంలో 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి చేవెళ్ల ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించిన కాలె యాదయ్య, కొద్ది రోజుల తర్వాత బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా 2018 ఎన్నికల్లో 33,552 మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి కె.ఎస్ రత్నంపై విజయం సాధించారు. 2014/2018/2023 ఎన్నికల్లో వరుసగా మూడుసార్లు గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. ఓట్ల లెక్కింపు కేంద్రం వద్ద కాలె యాదయ్య విజయం సాధించిన విషయం తెలుసుకున్న చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ యువనేత కార్తీక్‌రెడ్డి తదితరులు ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు వచ్చి ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కాలె యాదయ్య మీడియాతో మాట్లాడుతూ...తనకు మూడోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన చేవెళ్ల నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని తెలిపారు.

ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చేవెళ్లటౌన్: ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

గిరిజామృత లింగేశ్వరస్వామికి పంచామృతాభిషేకం చేస్తున్న భక్తులు

షాద్‌నగర్‌టౌన్, డిసెంబర్ 4: కార్తిక మాసం మూడో సోమ వారాన్ని పురస్కరించు కుని షాద్‌నగర్ పట్టణం లోని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణం లోని శివమారుతిగీతా అయ్యప్ప మందిరం లోని గిరిజామృత లింగేశ్వరస్వామికి విశేష అభిషేకా లను నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. దేవా లయ ప్రాంగణంలో మహిళలు కార్తిక దీపాలను వెలి గించారు.

పెద్దఅంబర్‌పేట : తట్టిఅన్నారంలోని శ్రీలలితా భువనేశ్వరి సమేత చంద్రమౌళీశ్వర స్వామి ఆల యంలో కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని తెల్ల వారుజాము నుంచే అభిషేకాలు నిర్వహించారు. దీపాలు వెలిగించారు. భక్తితో పూజలు నిర్వహించారు.

ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షల వెల్లువ

ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న షాబాద్ నాయకులు

షాబాద్, డిసెంబర్ 4: చేవెళ్ల ఎమ్మెల్యేగా మూడోసారి విజయం సాధించిన కాలె యాదయ్యను బీఆర్ఎస్ శ్రేణులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం నవాబు పేట మండలంలోని చించల్‌పేట్ గ్రామంలోని ఆయన నివా సంలో షాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేను కలిసి బొకేలు అంద జేసి, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల నియోజకవర్గానికి హ్యాట్రిక్ ఎమ్మె ల్యేగా గెలిచిన కాలె యాదయ్యకు పలువురు ప్రజా ప్రతిని ధులు, బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఆయన నివా సంలో పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో సర్పంచ్‌లు గూడెం సురేందర్, విజయలక్ష్మీనర్సింహులు, కురుమ సంఘం మండలాధ్య క్షుడు కసిరె వెంకటేశ్, రైతు బంధు సమితి కౌకుంట్ల అధ్య క్షుడు నాగార్జున రెడ్డి, ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

శంకర్‌పల్లి : మున్సిపాలిటీ, మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ విజయలక్ష్మీ ప్రవీణ్ కుమార్, పీఏసీఎస్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, సర్పంచ్ రవీందర్‌గౌడ్, ఎంపీటీసి సురేందర్‌రెడ్డి, ఏఎంసీ

ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న తల్లారం సర్పంచ్ గూడెం సురేందర్

వైస్ చైర్మన్ కురుమ వెంకటేశ్, నాయకులు పాండు రంగారెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, రాజూనాయక్, ఫరీద్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లటౌన్ : చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు.

చేవెళ్ల ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా చేవెళ్ల బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ, నాయకులు రాములు గౌడ్, లక్ష్మణ్, నాగరాజు, రవి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే యాదయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్

హరహర మహాదేవ

సహారాస్టేట్స్‌కాలనీలోని శ్రీలలితా నాగలింగేశ్వరస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మన్సూరాబాద్, డిసెంబర్ 4: కార్తికమాస సోమవారాన్ని పుర స్కరించుకుని శివాలయాలకు భక్తులు పోటెత్తారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి సహారాస్టేట్స్‌కాలనీలోని శ్రీలలితా నాగలింగేశ్వర స్వామి దేవాలయం, సెంట్రల్‌బ్యాంకు కాలనీలోని ఉమానాగలింగే శ్వర స్వామి దేవాలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజలు నిర్వహించారు. భక్తుల రద్దీతో ఆలయాలు శివ నామస్మరణతో మార్మోగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆయా ఆలయ కమిటీ చైర్మన్లు ప్రత్యేక ఏర్పాట్లను చేశారు.

కార్తిక సోమవారంను పురస్కరించుకుని ఉసిరి చెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు

గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం

పూజలు చేస్తున్న సర్పంచ్ దంపతులు

మొయినాబాద్, డిసెంబర్ 4 : అజీజ్‌నగర్ గ్రామంలో నూత నంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని సోమ వారం ప్రారంభిం చారు. పంచా యతీ భవనం సరిగ్గా లేకపో వడంతో నూతన గ్రామ పంచాయతీని నిర్మించడానికి సంపూర్ణ సహ కారం అందించాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ పెద్దలు ఎన్‌సీసీ వారిని సంప్రదించారు. వారు పాలకవర్గాన్ని, గ్రామ పెద్దల మాటను అంగీకరిస్తూ గత ఏడాది క్రితం గ్రామ పంచాయతీ భవ నానికి ఎన్‌సీసీ ప్రతినిధులతో కలిసి గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్మాణ పనులు చేపట్టారు. సోమవారం సర్పంచ్ సంధ్య పూజ నిర్వహించి గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న మహాలింగాపురం గ్రామస్తులు

షాబాద్ :ఎమ్మెల్యే కాలె యాదయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న షాబాద్ మండలం సర్దార్‌నగర్ నాయకులు